రైతాంగానికి సాగునీరు అందే వరకు పోరాటం కొనసాగిస్తాం

- 42వ రోజుకు చేరిన మల్లెం రైతుల జలదీక్ష
- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : కృష్ణ బ్యాక్ వాటర్ పరిధిలో ఒక ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేసి 6వేల ఎకరాలకు సాగునీరు అందించే వరకు ఈ జల దీక్ష పోరాటం కొనసాగుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు తెలిపారు. మంగళవారం 42వ రోజు జల దీక్ష శిబిరాన్ని సందర్శించి వారు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 42 రోజుల నుండి న్యాయమైన హక్కుల కోసం మెట్ట పొలాల సాగు కై జలదిక్ష ను శాంతియుతంగా రైతులు చేస్తున్న అధికారులు ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వహించకుండా తక్షణమే సాగునీరు అందించడానికి చర్యలు తీసుకోవాలని వారన్నారు. సాగునీరు అందుబాటులో ఉన్నా కూడా ఈ ప్రాంత రైతులకు సాగునిరంధక వ్యవసాయ కూలీలుగా మారి పొట్టకూటి కోసం ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని ,అప్పుల ఉబిలో కూరుకుపోతున్నారని వారన్నారు. మల్లెం,భాస్కరపురం ,తంగడంచ గ్రామాల పరిధిలో ఉన్న ఆరు వేల ఎకరాలకు ఒక ఎత్తిపోతల పథకాన్ని కృష్ణ బ్యాక్ వాటర్ పరిధిలో ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉందని ప్రభుత్వం ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత రైతులు ఆ పథకాన్ని కొనసాగించేందుకు ముందుకుంటారన్నారు. ఈ ప్రాంతం లో ఉన్న నీరు వేల కిలోమీటర్ల దూరం వరకు వెళుతూ రైతులను ఆదుకుంటుంది తప్ప

రెండు కిలోమీటర్ల పరిధిలో ఉన్న మల్లెం, భాస్కరాపురం, తంగడంచ గ్రామాల రైతులను ఆదుకోవడం లేదని తక్షణమే ఈ ప్రాంతానికి కృష్ణా జలాలు అందించేందుకు ఒక ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ ప్రాంత రైతంగంపై అధికారులు నిర్లక్ష్యం వీడి సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఈ జల దీక్ష ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామని అన్ని రాజకీయ పార్టీలను ప్రజాసంఘాల ను ఏకం చేసి రాష్ట్రస్థాయిలో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని వారు హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, సిపిఐ జిల్లా నాయకులు రఘురాం మూర్తి ,శ్రీనివాసులు, రమేష్ బాబు ప్రతాప్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం శ్రీనివాసులు , రైతులు సురేష్, నాగరత్నం, శీను ,భాస్కర్, ప్రసాద్ ,దేవ స్వామి ,రాఘవ, శివ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 07,జూన్ 2023

భూ పోరాటాల యోధుడు కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు

విశాలాంధ్ర-డోన్ : భూ పోరాటాల యోధుడు కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు అని సీపీఐ మండల కార్యదర్శి ఎస్.పులి శేఖర్ అన్నారు.మంగళవారం స్థానిక రామన్న భవనంలో భూ పోరాటాల యోధుడు కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు109వ జయంతి వేడుకలు ఘనంగా సీపీఐ పట్టణ కార్యదర్శి బి నారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి పులి శేఖర్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు కే ప్రభాకర్,సహాయ కార్యదర్శి ఆర్. వరదరాజులు, చంద్ర రాజేశ్వరరావు గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధులు భూస్వామ్య పెత్తందారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన విప్లవ యోధులని వారు కొనియాడారు. తను భూస్వామ్య కుటుంబంలో జన్మించినప్పటికీ భూమిలేని నిరుపేదలకు తన సొంత పొలాన్ని పంచి తన ఆదర్శవంతులుగా నిలిచిన ఘన చరిత్ర చంద్ర రాజేశ్వరరావుకె దక్కిందన్నారు. సీపీఐ అనేక సంవత్సరాలుగా జాతీయ కార్యదర్శిగా, రాష్ట్ర కార్యదర్శిగా ఎంతోమంది ఉద్యమకారులను విద్యార్థి యువకులను ప్రోత్సహిస్తూ భూస్వామ్య పెత్తందారి విధానానికి వ్యతిరేకంగా ఎర్రజెండాలు పాతి పేదలకు లక్షల ఎకరాలు పంచిన చరిత్ర చంద్ర రాజేశ్వరరావు గారిదన్నారు. అలాంటి మహనీయుడు ఆశయ సాధన తో ప్రతి ఒక్కరు ముందుకు నడిచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమర శంఖం పూరించాలని వారు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రంగరత్నం, ఏఐవైఎఫ్ నాయకులు రాఘవేంద్ర, సుభాష్ చంద్రబోస్, రంగస్వామి సూరి లు పాల్గొన్నారు.

ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

విశాలాంధ్ర - బనగానపల్లి : మండలం టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య

కేంద్రం పరిధిలో ఆశా డే మీటింగ్ బనగానపల్లి పొదుపు భవనంలో ఆశా డే మీటింగ్ జరపడం జరిగింది. ఆశ డే మీటింగులో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విలేజ్ హెల్త్ క్లినిక్ నందు ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ లో ప్రతి ఆశ , ఎం ఎల్ హెచ్ పి, ఏఎన్ఎం లు బీపీ ,సుగర్ పేషంట్స్ ,గర్భవతులకు,బాలింతలను,డాక్టర్ గార్కి చూపించి మెరుగైన వైద్యసేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివ శంకరుడు, ఎం పి హెచ్ ఈవో వెంకటేశ్వర్లు,డాక్టర్ సాహిల్ బాబు, సూపర్వైజర్, ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర - శిరివెళ్ళ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు రైతుల పక్షపాతిగా వ్యవహరిస్తున్నారని కోటపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ డి హుస్సేన్ బి.గుర్రప్ప పేర్కొన్నారు. కోటపాడు గ్రామంలో గల రైతు భరోసా కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే గంగుల నాని ఆదేశాల మేరకు రైతులకు సబ్సిడీపై జీలుగా విత్తనాలు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే విత్తనాలు,ఎరువులు, సంసిద్ధం చేయడమే కాకుండా బూసార పెంపు పై దృష్టి పెట్టినట్లు జీలుగలు అందుబాటులోకి తెచ్చి రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతిగా వ్యవహరిస్తోందన్నారు. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో రైతులకు కావలసిన జీలుగా విత్తనాలను ముందుగానే పంపిణీ చేయడం జరిగిందన్నారు. తద్వారా భూమిలో నత్రజని భాస్వరం పొటాషియం, ఇతర పోసక విలువలు పెంపొందించేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తున్నట్లు సర్పంచ్ డి హుస్సేన్ బి.గుర్రప్ప తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వంకథార పెద్ద సుబ్బ సత్యనారాయణ,వ్యసాయ అర్ బి కే,సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని వీరారెడ్డి పల్లె గ్రామంలో సిసి రోడ్ నిర్మాణాన్ని సర్పంచ్ మందాల రాధిక శివారెడ్డి మంగళ వారం పూర్తి చేశారు. గ్రామంలోని ప్రధాన రహదారి బిటి రోడ్డు నుండి శ్మశాన వాటిక వరకు 351 మీటర్లు పొడవు గల సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి చేసి గ్రామ పంచాయతీ ప్రజలకు శాశ్వత అభివృద్ధిని అందినట్లు సర్పంచ్ తెలియజేశారు. గ్రామం ఏర్పడినప్పటి నుండి శ్మశాన వాటిక రహదారికి మోక్షం లభించక రైతుల రాకపోకలకు, పార్థివ దేహాలకు తరలించేందుకు వర్షాకాలం తీవ్ర అవస్థలు పడేవారని, నేటి వైసీపీ ప్రభుత్వంలో సర్పంచ్ మందాల రాధిక శివారెడ్డి సీసీ రోడ్డు పూర్తి చేసి జాతికి అంకితం చేయడం హర్షించదగ్గ విషయం అని గ్రామస్తులు తెలిపారు.

పెండింగ్ బర్త్ సర్టిఫికేట్స్ తీసుకువెళ్ళండి

విశాలాంధ్ర - డోన్ రూరల్ : పెండింగ్ బర్త్ సర్టిఫికెట్లు తీసుకువెళ్లాలని ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ హనీఫ్ గైనాలజిస్టుడాక్టర్ రమ్యశి ల్ప తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వారు మాట్లాడుతూ 1-5-2016 వ సంవ్సరం నుండి మే 2023 సంవత్సరం వరకు ప్రభుత్వ వైద్యశాలలో ప్రసూతి అయినవారు తమ పిల్లల బర్త్ సర్టిఫికెట్లు తీసుకో నివారు త్వరగా తీసుకుని వెళ్లాలని సూచించారు.

జూనియర్ అకౌంట్ ఆఫీసర్ గా శ్రీలత

విశాలాంధ్ర - నందికొట్కూరు : నందికొట్కూరు పట్టణ మున్సిపాలిటీ జూనియర్ అకౌంట్ ఆఫీసర్ గా శ్రీలత మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు బాధ్యతలు చేపట్టారు.ఈమె గూడూరు నగర పంచాయతీ నుంచి బదిలీపై నందికొట్కూరుకు రావడం జరిగింది. బాధ్యతలు చేపట్టిన అనంతరం స్థానిక మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డిని మరియు కమిషనర్ కిషోర్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

నిరుద్యోగులకు మంచి అవకాశం

విశాలాంధ్ర - వెలుగోడు : స్కిల్ హబ్ యాప్ ద్వారా ఎవరైనా నిరుద్యోగులు రిజిస్టర్ చేసుకోవాలని లేదా వాలింటీర్ల ద్వారా రిజిస్టర్ చేసుకోవాలని ఎంపిడిఓ అమానుల్లా తెలిపారు. అవసరం ఉన్నవారికి వ్యక్తిగత నైపుణ్యం పెంచుకోడానికి శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతుందని మరియు వారికి జాబ్ ప్లేస్మెంట్ కూడా ఇవ్వడం జరుగుతుందని అన్నారు.కావున ఆసక్తి కలిగిన 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన నిరుద్యోగులు రిజిస్టర్ చేసుకోవాలని , ఆధార్ నంబర్ తో ఓటిపి ద్వారా లాగిన్ అయ్యి రిజిస్టర్ చేసుకోవచ్చు అని చెప్పారు. వివరాలకు మీ సమీప వాలింటీర్ల ను గాని , ఎంపిడిఓ కార్యాలయంలో గాని సంప్రదించ గలరని తెలిపారు.

టైపిస్ట్ నియామకం

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జయసింహారెడ్డి టైపిస్ట్ గా ప్రభుత్వం నియమించిందని పరిపాలనాధికారి సత్యన్న తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జయసింహారెడ్డి తండ్రి నాగిరెడ్డి గడివేముల మండలం గని గ్రామంలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ 2022వ సంవత్సరం సెప్టెంబర్‌లో అనారోగ్యం తో మృతి చెందాడు. కారుణ్య నియామకల్లో భాగంగా కుమారుడైన జయసింహారెడ్డికి కేవలం 9 నెలల వ్యవధిలోనే ప్రభుత్వం ఉద్యోగం కల్పిస్తూ కుటుంబానికి భరోసా ఇచ్చిందన్నారు. ఈయన రాకతో కార్యాలయంలో దాదాపు పది సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న టైపిస్ట్ పోస్టు భర్తీ అయింది.

Change of Name

I **KALVA MAHABOOB KAREEM** (old name) S/o KALVA MAHAMMAD GOUSE, H. No. 6-66A, Rangaraju street, Nandyal - 518501, Nandyal Dist. A. P. hereby state that I have changed my name KALVA MAHABOOB KAREEM (old name) TO **KALVA MAHABOOB KARIM** (new name) and known as **KALVA MAHABOOB KARIM**

Change of Name

I **KANNEBOINA SASIKALA** (old name) W/o **PERUGU VENKATA RAMANAIAH**, H.No. 2-5-53, BC COLONY, KOTHA KANDUKUR, ALLAGADDA- 518543, Nandyal Dist. A.P. hereby state that I have changed my name KANNEBOINA SASIKALA (old name) TO **PERUGU SASIKALA** (new name) and known as **PERUGU SASIKALA.**

ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రత్యక్ష పోరుబాట

విశాలాంధ్ర - పగిద్యాల : నందికొట్కూరు నియోజకవర్గంలో అనేక దశాబ్దాల నుండి ప్రజలు ఎదుర్కొంటున్న సాగు,తాగునీటి సమస్యల పరిష్కారానికి భారత కమ్యూనిస్టు పార్టీ ప్రత్యక్ష పోరాటానికి సిద్ధపడుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం పడమర ప్రాతకోట గ్రామంలో పగిద్యాల మండల సీపీఐ సమితి సమావేశం మండల కార్యదర్శి మజీద్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు రఘురాంమూర్తి ,శ్రీనివాసులు, జిల్లా నాయకులు రమేష్ బాబు ,ప్రతాప్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి రంగ నాయుడు మాట్లాడుతూ నందికొట్కూరు నియోజకవర్గంలో ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ప్రజా సమస్యలు పరిష్కరించాల్సిన ప్రజాప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ వర్గ రాజకీయ కుమ్ములాటలతో కాలయాపన చేస్తున్నారని ఈ వర్గ రాజకీయాల వల్ల ప్రజల సమస్యలు మూలన పడ్డాయి అన్నారు .శ్రీశైలం నీటిమనక బాధితులు 98 జీవో అమలు కావాలని వంద రోజులు దీక్ష చేసిన అధికార యంత్రాంగం స్పందించడంలో విఫలమైందన్నారు .ప్రజాప్రతినిధులు రాజకీయాల కోసం వారిని వాడుకుంటున్నారన్నారు. అదేవిధంగా కృష్ణా జలాలు రాష్ట్రానికి అందించడంలో త్యాగం చేసిన నందికొట్కూరు నియోజకవర్గం రైతాంగానికి ఒక్క ఎకరాకు కూడా ఈ నికరజలాలు అందే పరిస్థితి లేదన్నారు. సీపీఐ అనేక సంవత్సరాల నుండి ప్రజల పక్షాన పోరాడుతుందని శ్రీశైలం నీటిమనక ప్రాంతంలో సర్వస్వం కోల్పోయిన ఈ ప్రాంత రైతాంగానికి కృష్ణా జలాలు అందించేంతవరకు పోరుబాట కొనసాగుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాలు అవుతున్న వైసీపీ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతా అభివృద్ధిని మరిచి ప్రచార అర్భాటలకు పరిమితం అవుతుందని సంక్షేమ పథకాల పేరుతో పేద ప్రజలను అనేక పన్నుల బారాలు మోపుతూ ఉన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కూడా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న ఈ రాష్ట్రంలో ఉన్న అధికార ప్రతిపక్ష పార్టీలు నరేంద్ర మోడీని చూస్తే మోకాళ్లపై నిలబడి మాట్లాడలేని పరిస్థితి ఉందన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రత్యక్ష పోరాటానికి ప్రజల సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. బస్సు చార్జీలు పెట్రోల్ డీజిల్ ఛార్జీలు నిత్యావసర వస్తువులతో పాటు తినడానికి తిండి లేని పరిస్థితుల్లో ఆకలితో అల్లాడిపోతున్నారని మీ దేశంలో ధనికులు ధనవంతులుగా పేదవారు మరింత పేదవారుగా మారడానికి నరేంద్ర మోడీ ఆర్థిక విధానాల కారణమన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు ఈ అవినీతి పార్టీలను తరిమికొట్టాలని వారు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తూట్లు పొడుస్తూ ఆ నిధులన్నీ కూడా అనేక విచ్చలవిడి పథకాలకు ఖర్చు చేస్తూ వారి సంక్షేమానికి తూట్లు పొడుస్తున్నాడని వారు విమర్శించారు.విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని అనేకమంది విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాటాలు చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ మయం చేయడానికి కుట్ర పడుతున్నాయన్నారు.ఈ సమావేశంలో సీపీఐ నాయకులు, కార్మికుల అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లే రాష్ట్రానికి నిజమైన సారధులు

విశాలాంధ్ర - నంద్యాల : ప్రజలకు సేవలందించేందుకు నిజమైన సారధులు, వారధులు వాలంటీర్లని, ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు వాలంటీర్ల కృషి అనితరసాధ్యమని ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్‌రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి ప్రశంసించారు. లంచాలు, వివక్షత లేని వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతి ప్రభుత్వ పథకాన్ని అర్హులైన లబ్ధిదారుల గడప వద్దకే అందిస్తున్న ఉత్తమ సేవలను అందించిన వాలంటీర్లను గుర్తించి వారికి సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర పురస్కారాలను అందించే ప్రధానోత్సవాన్ని మంగళవారం నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్ నందు నంద్యాల, గోస్పాడు మండలాలకు చెందిన వాలంటీర్లకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్‌రెడ్డి, రాష్ట్ర మార్కెఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, నంద్యాల, గోస్పాడు ఎంపీపీలు ప్రభాకర్, సైమన్లు హాజరై పురస్కారాలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్లు సిద్ధశివరాం, విజయశేఖర్రెడ్డి, నంద్యాల, గోస్పాడు ఎంపీడీఓలు భాస్కర్, సుగుణశ్రీ, పోలూరు సొసైటీ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి సర్పంచ్ లు, ఎంపీటీసీలు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు పంపిణీ

విశాలాంధ్ర - బనగానపల్లి: విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని బనగానపల్లె మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. కీ.శే. బీసీ గుర్రెడ్డి, బీసీ లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం పదో తరగతి ఫలితాల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు బీసీ రాజారెడ్డి నగదు ప్రోత్సాహక బహుమతులు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా కోవెలకుంట్ల రహదారిలోని ఆర్.ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీసీ రాజారెడ్డి తో పాటు వ్యక్తిత్వ వికాస నిపుణులు , ప్రముఖ సినీ నటుడు గుండు సుదర్శన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా అతిధులు కీ.శే.బీసీ గుర్రెడ్డి , బీసీ లక్ష్మమ్మ దంపతుల చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం పదో తరగతి ఫలితాల్లో మండల స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిన ఆరుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున నగదు, మెమొంటో అందజేసి శాలువాతో సత్కరించారు. నియోజకవర్గంలోని 53 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5000 చొప్పున నగదు ప్రోత్సాహకం, మెమొంటోను అందజేశారు. మొత్తం రూ.3,30,000 నగదును ప్రోత్సాహకంగా అందజేశారు. ఈ సందర్భంగా బిసి రాజారెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత స్థానాల్లో చూడాలని కలలు కంటుంటారని వారి కలలను నెరవేర్చాల్సిన బాధ్యత పిల్లలదే అన్నారు. పిల్లలు ఎన్ని తప్పులు చేసినా భరించేది తల్లిదండ్రులే అన్నారు . ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు మేము పేదవాళ్ళమనే భావనలో ఉండకూడదన్నారు. అబ్రహం లింకన్ , డాక్టర్ బీఆర్ అంబేద్కర్ , అబ్దుల్ కలాం, కవి అందెశ్రీ లాంటి ఎంతో మంది మహానుభావులు నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన వారేనని , విద్యార్థులు అలాంటి గొప్పవారిని ఆదర్శంగా ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్ఎం ఐఎస్ పక్కీరారెడ్డి, బనగానపల్లె పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, రిటైర్డ్ ఉపాధ్యాయుడు సుధాకర్ రెడ్డి, గోకులదిన్నె మధుసూదన్ రెడ్డి , పట్టణ అధ్యక్షుడు ఖాశీంబాబు, రాయలసీమ సలాం, వెల్కమ్ ఆల్తాఫ్ , అత్తార్ కలం, ఇస్మాయిల్ ఖాన్, నరసింహారెడ్డి,విద్యార్థులు , తల్లిదండ్రులు, బిసి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

సుబ్బారెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేద్దాం

విశాలాంధ్ర - డోన్ : టిడిపి డోన్ నియోజకవర్గ ఇంచార్జి సుబ్బారెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేద్దామని,వైసిపి ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్దామని డోన్ నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ధర్మవరం గౌతమ్ రెడ్డి అన్నారు. తెలుగుదేశంపార్టీ సోషల్ మీడియా సమావేశం మంగళవారం డోన్ పట్టణంలో తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో సోషల్ మీడియా కీలకమైనది. వైసిపి ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక పాలనను, అరాచకం పాలనను ఉన్నది, ఉన్నట్లు ప్రజలకు తెలియజేయాలంటే సోషల్ మీడియా ద్వారా



ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సూచించారు. మన డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి చేస్తూన్నా పార్టీ కార్యక్రమాలు, పాల్గొంటున్నా పలు కార్యక్రమాలతో పాటు గత టిడిపి ప్రభుత్వ హయములో ధరలు-ప్రస్తుత వైసిపి ప్రభుత్వంలో ఉన్నా ధరలు తేడాను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తప్పక తెలియజే యాలని కోరారు. నేడు యువత భవిషత్తు బాగుండాలన్నా,ఉద్యోగ అవకాశాలు రావా లన్నా తెలుగుదేశం పార్టీని గెలిపుకోవా లసిన భాద్యత మనందరి మీద ఎంతైన ఉందన్నారు. డోన్ నియోజకవర్గంలోని సోషల్ మీడియా సభ్యులందరు తెలుగుదేశంపార్టీ గెలుపుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ధర్మవరం భరత్ రెడ్డి, నంద్యాల జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ చౌడయ్య,యువకులు పాల్గొన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణం 9వ వార్డులో ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డికి గజమాలతో వైసిపి నాయకులు స్వాగతం పలికారు. నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో 110 వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వార్డు కౌన్సిలర్ దండే నాగమ్మ, వార్డు ఇంచార్జ్ దండ సుధాకర్, కోఆప్షన్ సభ్యులు పడగండ్ల సుబ్రహ్మణ్యం, ఆర్ల వెంకటస్వామి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాల కరపత్రాలను అందించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పాంమ్ షావలి, దండే బుజ్జయ్య, మాభాష, అమీర్, దండే శ్రీను, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సిద్ధం శివరం, గోపాల్, వైసిపి కౌన్సిలర్స్ కలాం భాష, సమ్మద్, విజయ భాస్కర్, మజీద్, మాజీ కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్, వార్డు వైసిపి నాయకులు ప్రభుత్వ అధికారులు, వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

45 వెదుర్లు,ఆటో స్వాధీనం

విశాలాంధ్ర - రుద్రవరం : అక్రమంగా అటవీ ప్రాంతంలోకి ప్రవేశించి 45 వెదురులను నరికి ఆటోలో తరలించుకుపోతుండగా దాడి చేసి 45 వెదురులను ఆటోను స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేయడం జరిగిందని ఫారెస్ట్ సెక్షన్ అధికారి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన తెలిపిన వివరాల మేరకు ఆళ్లగడ్డ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు అడవిలోకి ప్రవేశించి వెదురులను నరికి ఆటోలో వేసుకుని వెళుతున్నారన్న సమాచారం మేరకు దాడి చేసి భాచాపురం మెట్ట సమీపంలో వెదుర్లను ఆటోను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. స్వాధీనం చేసుకున్న వెదురులను ఆటోను నరసాపురం టానా వద్దకు తరలించామన్నారు.

నేడు ఆఫీస్ బేరర్ల సమావేశం

విశాలాంధ్ర-డోన్ : వ్యవసాయ కార్మిక సంఘం ఆఫీస్ బేరర్ల సమావేశం గురువారం నిర్వహిస్తునట్లు వ్యాకాస జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ.సుబ్బరాయుడు, కే.రాధాకృష్ణలు తెలిపారు.మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ జూలై నెలలో వ్యకాస జిల్లా మహాసభలు, ఆగస్టులో రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మహాసభల విజయవంతం కోసం ఈ నెల 8వ తేదీన నంద్యాల పట్టణంలోని సాయిబాబా నగర్ లో ఉన్న సీపీఐ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు వ్యవసాయ కార్మిక సంఘం ఆఫీస్ బేరర్ల సమావేశాన్ని నిర్వహిస్తునట్లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వ్యాకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, కార్యదర్శి కేశవరెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు హాజరవుతున్నట్లు తెలిపారు. కావున ఆఫీస్ బేరర్లు సకాలంలో సమావేశానికి హాజరుకావాలని కోరారు.

మండలంలో నాటు సారా ఘాటు

విశాలాంధ్ర - అవుకు : సంవత్సర కాలంగా స్తబ్దుగా ఉన్న నాటు సారా తయారీదారులు సారా తయారీకి మళ్లీ సిద్ధమవడంతో మండలంలో మళ్లీ నాటు సారా ఘాటు వాసన వస్తుంది. మండలంలోని ఇస్రా నాయక్ తండాలో మంగళవారం నంద్యాల సెబ్ అడిషనల్ ఎస్పీ ఆదేశాల మేరకు ఇంటలిజెన్స్ మరియుసెబ్ సిబ్బంది సంయు క్తంగా నాటు సారా స్థావరంపై దాడి చేశారు. ఈ సందర్భంగా సెబ్ ఎస్ఐ దౌలత్ ఖాన్ మాట్లాడుతూ రాబడిన సమాచారం మేరకు ఇస్రా నాయక్ తండా పరిసర ప్రాంతాల్లోని నాటు సారా స్థావరంపై దాడి చేయడం జరిగిందని, నాటు సారా తయారీకి సిద్ధంగా ఉన్న మూడు వందల లీటర్ల ఊటను ధ్వంసం చేసినట్లు ఆయన తెలిపారు. గ్రామా నికి చెందిన శంకర్ నాయక్ ను అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. సారా తయారీని ఆపాలని లేకపోతే కఠిన చర్యలు తప్పవని అన్నారు. సారా తయారుచేసిన, అమ్మిన, రవాణా చేసిన పీడీ యాక్ట్ ను నమో దు చేస్తామని అన్నారు. ఏది ఏమైనా మండలంలో చాలా కాలం తర్వా త నాటు సారా కంపు గుప్పుమనడంతో విస్తృతదారులు చేసి సారాత యారీని అరికట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.ఈ దాడులలో రాజేంద్ర, స్క్వాడ్ ఎస్ఐ ప్రవీణ్, ఇంటెలిజెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్సీ ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలం లోని కదిరిపురం తాండాలో మారమ్మ, సేవాలాల్ మహరాజ్ జాతర గిరిజనులు జాతర మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జాతరకు విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమం లో ఎంపిపి వీరభద్రుడు,సింగిల్ విండో అధ్యక్షుడు దస్తగిరి, జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి,సర్పంచ్ ప్రతాపరెడ్డి,వైసీపీ నాయకులు శ్రీనివాసులరెడ్డి,మనోహర్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,శివ,నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అనాథ వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని సద్దాం కాలనీలోనీ సత్య రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆశ్రమంలోని అనాధలకు అన్నదానం చేశారు.. పట్టణానికి చెందిన స్వర్గీయ పెద్ద సుబ్బన్న కుమారులు పెద్ద సుబ్బరాయుడు, చిన్న సుబ్బరాయుడు, వెంకటేశ్వర్లు మరియు కుటుంబ సభ్యులు పెద్ద సుబ్బన్న జ్ఞాపకార్థం అన్నదానం చేశారు.. అలాగే పట్టణంలో మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెద్ద సుబ్బరాయుడు , వారి సోదరులు మాట్లాడుతూ తమ తండ్రి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.

పౌష్టికాహారాన్ని అందించండి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : అంగన్ వాడి కేంద్రాలలో చిన్నారులకు, గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని సకాలంలో అందించాలని నంద్యాల జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని నిర్మల అన్నారు. మంగళవారం ఆళ్లగడ్డ ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాన్ని ఆమె సందర్శించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆళ్లగడ్డ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడి కేంద్రాల పనితీరును మెరుగుపరిచేందుకు వచ్చానన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో మొత్తము 240 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయన్నారు. అంగన్వాడి కేంద్రాలలో తల్లి, చిన్నారులు, గర్భవతులు మరియు బాలింతల ఆధార్ కార్డు ను రిజిస్టర్ లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తెలిపారు. వారికి అందాల్సిన పౌష్టికాహారాన్ని సకాలంలో అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని తేజేశ్వరి, సూపర్వైజర్లు పార్వతి, అనురాధ తో పాటు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 07, జూన్ 2023

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

విశాలాంధ్ర - పత్తికొండ : రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కారుమంచి, సిపిఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్ లు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర సందర్భంగా నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. సీఎం జగన్ ఈనెల 1న పత్తికొండ పర్యటన కు వచ్చిన సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధికి ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలన్నారు.రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

నూతన కమిటీ ఎన్నిక : అఖిల భారత యువజన సమాఖ్య పత్తికొండ పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది. పట్టణ అధ్యక్షులుగా సతీష్, ఉపాధ్యక్షులుగా పవన్, ప్రధాన కార్యదర్శిగా విజయ్, సహాయ కార్యదర్శిగా లింగమయ్య, కోశాధికారిగా రాము తో పాటు 11 మంది కార్యవర్గ సభ్యులను ఎంపిక చేయడం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్.రామాంజనేయులు, ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష ,కార్యదర్శులు పెద్దయ్య, హనుమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అల్తాఫ్, మండల కార్యదర్శి నజీర్, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ, టిడ్కో గృహాలు వెంటనే లబ్దిదారులకు పంపిణీ చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : నగర శివారులో ప్రభుత్వం నిర్మించిన ఇందిరమ్మ, టిడ్కో గృహాలను వెంటనే లబ్దిదారులకు పంపిణీ చేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ నగర కార్యదర్శి పీ రామకృష్ణారెడ్డి అధ్యక్షతన కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ ధర్నా నుద్దేశించి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె జగన్నాధం మాట్లాడుతూ పేద ప్రజలకు సొంతింటి కల నెరవేర్చాలనే ఆలోచన పాలకులకు లేకపోవడం దుర్మార్గమన్నారు. 2009లో వరదలు వచ్చినపుడు ప్రభుత్వం జగన్నాధగట్టులో ఇందిరమ్మ గృహాల పేరుమీద 8431 గృహాలు మంజూరు చేసి నిర్మాణం చేపట్టారు. ఒక్కో ఇంటికి 70వేల చొప్పున 60లక్షలు ఖర్చుచేశారన్నారు. కానీ నేటి వరకు అవి అసంపూర్తిగా ఉండటంతో పేదలు నివాసం ఉండేందుకు వీలులేకపోవడంతో అవిశిధిలావస్థకు చేరుకున్నాయన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు టిడ్కో పేరుమీద నగర శివారులో సుమారు 10,400 గృహాలు నిర్మించారు. నాటి ప్రభుత్వం 90శాతం పనులు పూర్తిచేసింది. ఎన్నికలు రావడంలో పనులు పెండింగ్ పడటంతో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో టిడ్కో గృహాలకు గ్రహణం పట్టిందన్నారు. అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం మౌళిక వసతులు కల్పించకపోవడంతో పాటు నేటికి అవి లబ్దిదారులకు పంపిణీ చేయకపోవడంతో అవి శిధిలావస్థకు చేరుకున్నాయి. 150 కోట్లు నిధులు కేటాయించి ఇందిరమ్మ, టిడ్కో గృహాలకు మౌళిక వసతులు కల్పించి పేదలకు పంపిణీ చేయాలని కోరారు.జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత నగరనానికి 20 కిలోమీట్ల దూరంలో పసుపుల వద్ద పేదలకు 20వేల పట్టాలు పంపిణీ చేశారు. కానీ వాటి నిర్మాణం కోసం 1,80,000 రూ ఇస్తున్నట్లు ప్రకటించారు. పెరిగిన ఇనుము, సిమెంట్, ఇసుక వలన అధిసాధ్యం కాదని వెంటనే ప్రభుత్వం 5లక్షలు మంజూరు చేసి, ఇసుక, సిమెంట్, ఇనుము ఉచితంగా ఇవ్వాలని డిమాండ్‌చేశారు.ఈ కార్యక్రమంలో సీనియన్ నాయకులు మనోహర్‌మాణిక్యం, సీపీఐ నగర సహాయ కార్యదర్శులు డి శ్రీనివాసరావు, సీ మహేష్, ఏఐటీయూసీ నగర కార్యదర్శి జీ చంద్రశేఖర్, ఏఐవైఎఫ్ నాయకులు బీసన్న, బాబయ్య, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, ఏఐటీయూసీ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఈశ్వర్, అంజి , సీపీఐ నాయకులు ఖాజాహుసేన్ ,అమీనాభీ, క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వివాహితుడుపై ఫోక్సో కేసు

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : మండలం పరిధి లోని పెద్ద తుంబలం గ్రామానికి చెందిన వివాహితుడు బోయ వీరేష్ పై పెద్ద తుంబలం పోలీస్ స్టేషన్లో మంగళవారం ఫోక్సోకేసు నమోదు అయింది. సదరు వ్యక్తికి అదే గ్రామానికి చెందిన ఓ యువతీతో మూడు సంవత్సరాల క్రితం వివాహమైంది. కూలి పని చేసుకుని కుటుంబాన్ని పోషించే వీరేష్ ఇంటి పక్కనే ఉన్న ఓ మైనర్ బాలికపై కన్నేశాడు. ఇందులో భాగంగానే ఆ మైనర్ బాలికతో శారీరక సంబంధం పెట్టుకుని గత నెల 30న బాలికకు మాయ మాటలు చెప్పి ఓ కారులో సమీప బంధువులు తలారి ఈరన్న, గ్యాంగ్ లక్ష్మణులతో కలిసి బాలికను కారులో కర్ణాటకకు తీసుకువెళ్లారు. మైనర్ బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు పెద్ద తుంబలం పోలీసులు కేసు నమోదు చేశారు.కేసు విచారణలో భాగంగా ఈనెల రెండో తేదీన నిందితులతోపాటు బాలికను అదుపులోకి తీసుకున్న పోలీసులు బాలికను చైల్డ్ వెల్ఫేర్ అధికారులకు అప్పచెప్పారు. అయితే బాలిక కోరిక మేరకు ఆ బాలికను తల్లిదండ్రుల వద్దకు పోలీసులు చేర్చారు. ఈ సందర్భంగా ఆదోని డీఎస్పీ శివ నారాయణస్వామి మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బాలిక కిడ్నాప్ కేసులో ఆ బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా నిందితునితో పాటు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకుని వారిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.ఇందుకు సహకరించిన కార్ డ్రైవర్ పైన కూడా విచారణ చేపట్టాము. ఈ సమావేశంలో తాలుక సీఐ మహేశ్వర్ రెడ్డి,పెద్ద తుంబలం ఎస్సై రమేష్ బాబు సిబ్బంది ఉన్నారు.

ప్రభుత్వ ప్లీడర్‌గా ఆర్.ఆనందరావు

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : కర్నూలు బార్ అసోసియేషన్ నెంబర్ 1991 నుంచి న్యాయవాద వృత్తిలో ఉంటూ కర్నూల్ జిల్లాకు ప్రభుత్వ ప్లీడర్‌గా ఆర్.ఆనందరావు న్యాయవాది నియమితులయ్యారు. కర్నూల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు టీ. నాగభూషణం నాయుడు . ప్రధాన కార్యదర్శి ఎం.వి చక్రపాణి, న్యాయవాదులు వై.జయరాజు బి.చంద్రుడు, ఎ.మాదన్న, ఎం.సుబ్బయ్యలు ఆనందరావును శాలువాలు, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. మరియు మిఠాయిలు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, రామకృష్ణ, శ్రీవత్స, రంగ ,రవికుమార్, బి.మురళీ మనోహర్, పలువురు పాల్గొన్నారు.

నూతన ఎంపీడీవోగా శివమల్లేశ్వరప్ప

విశాలాంధ్ర - వెల్దుర్తి:మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా శివమల్లేశ్వరప్ప సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. బదిలీలో భాగంగా జిల్లా అధికారులు గడివేముల నుండి శివమల్లేశ్వరప్ప ను వెల్దుర్తికి బదిలీ చేశారు. వెల్దుర్తి లో పనిచేస్తున్న శ్రీనివాసరావును గడివేములకు బదిలీ చేశారు.

ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ కి ఎంపికైన విద్యార్థిని

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : స్థానిక అబ్బాస్ నగర్ లోని రవీంద్ర బాలికల పాఠశాలలో చదువుతున్న జె.కీర్తన చెన్నైలో లోని తౌజల్ లైట్స్ క్లబ్ లో జరిగిన అండర్ 17 బాలికల 42 కేజీల విభాగంలో నేషనల్ కిక్ బాక్సింగ్ పోటీలలో విజయం సాధించి ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైంది. ఆగస్టు చివరి వారంలో జరగబోయే ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ పోటీలు మలేషియా దేశంలో జరగబోతున్నాయి. ఈ సందర్భంగా ఈ కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని రవీంద్ర విద్యాసంస్థల డైరెక్టర్ జి పుల్లయ్య ,రవీంద్ర విద్యా సంస్థల అకాడమిక్ అడ్వైజర్ డాక్టర్ జి. మమత మోహన్, వైస్ చైర్మన్ జి వంశీధర్ అభినందించారు. కిక్ బాక్సింగ్ పోటీలలో అంతర్జాతీయ స్థాయిలో ఆడబోతున్న కీర్తనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ అమ్మాయికి తర్ఫీదు ఇచ్చిన బాక్సింగ్ మాస్టర్ సూరిబాబును, కోచ్ సాయిశ్రీని వీరు అభినందించారు. అలాగే ఈ అమ్మాయి పై ఇంత శ్రద్ధ చూపిస్తున్న వాళ్ళ తల్లి గారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రీమియర్ చార్లీ 777, డ్రామా జూనియర్స్ సీజన్ 6 ప్రారంభం

విశాలాంధ్ర -కర్నూల్ : తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించే జీ తెలుగు ఈ ఆదివారం మరింత వినోదం అందించేందుకు సిద్ధమైంది. థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్న ఫన్ అండ్ ఎమోషనల్ డ్రామా చార్లీ 777ని వరల్డ్ ప్రీమియర్ గా ఈ ఆదివారం అందిస్తోంది. అలాగే చిన్న పిల్లల్లోని టాలెంటిని ప్రోత్సహిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు చూపే సక్సెస్ఫుల్ రియాలిటీ షో డ్రామా జూనియర్స్ తదుపరి సీజన్తో మీ ముందుకు రానుంది. తెలుగు చిత్ర పరిశ్రమ ప్రముఖ నటీనటులు జయప్రద, బాబు మోహన్ మరియు శ్రీదేవి విజయ్కుమార్ ఈ షోకు జడ్జిలుగా వ్యహరించనున్నారు. తెలుగు టెలివిజన్ చరిత్రలో సీనియర్ హీరోయిన్ జయప్రద మొదటిసారి డ్రామా జూనియర్స్ సీజన్ 6తో బుల్లితెరపై కనిపించి ప్రేక్షకులను అలరించనున్నారు. చార్లీ 777 ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు మరియు డ్రామా జూనియర్స్ సీజన్ 6, జూన్ 11న ప్రారంభం, ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు, జీ తెలుగులో మాత్రమే.ప్రతిభ గల చిన్నారులను మరింత ప్రోత్సహించి వారిని ఆశీర్వదించేందుకు తెలుగు చలనచిత్ర పరిశ్రమలోని ప్రముఖ నటులు జయప్రద, బాబు మోహన్ మరియు శ్రీదేవి విజయ్కుమార్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించనున్నారు. తెలుగు చిత్ర పరిశ్రమలో చెరగని ముద్ర వేసిన సీనియర్ హీరోయిన్ జయప్రద జీ తెలుగు డ్రామా జూనియర్‌లు మొదటిసారి బుల్లితెర ప్రేక్షకులను పలకరించనున్నారు. ప్రముఖ హాస్యనటుడు బాబు మోహన్ ఆశీస్సులు, అందాల నటి శ్రీదేవి సలహాలు పిల్లలకు మరింత ఉత్సాహాన్ని అందించనున్నాయి. మరి జీ తెలుగు అందిస్తున్న ఈ వినోదాన్ని మీరూ తప్పక ఆస్వాదించండి.

ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

విశాలాంధ్ర - చిప్పగిరి : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సచివాలయ వ్యవస్థను తీసుకురావడం జరిగిందని ఇందుకు అనుగుణంగా సచివాలయ ఉద్యోగులు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించాలని చిప్పగిరి మండల అభివృద్ధి అధికారి సివి కొండయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన చిప్పగిరి లోని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉంటూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలని ఆయన తెలియజేశారు. సమయపాలన పాటిస్తూ ప్రజలకు సేవలు అందించినప్పుడే ప్రజల్లో గుర్తుండిపోతారన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాలన్న , సచివాలయ టెక్నికల్ అసిస్టెంట్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు జయంతి

విశాలాంధ్ర - బ్యూరో కర్నూల్ : కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 109వ జయంతి వేడుకలు నగరంలోని సిఆర్ భవన్ నందు ఘనంగా నిర్వహించారు. సీఆర్ భవన్ నందు రాజేశ్వరరావు పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నగర పార్టీ సహాయ కార్య దర్శి సి. మహేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ ఎన్ రసూల్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు కే జగన్నాథం ,సీనియర్ నాయకులు మనోహర్ మాణిక్యం ,నగర పార్టీ కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి ,చంద్ర రాజేశ్వరరావు సీపీఐ వ్యవస్థాపకులలో ముఖ్యులు భుస్వాముల జమీందారుల కుటుంబాలలో పుట్టి పేద ప్రజల పక్షాన నిలిచి పోరాడారు అన్నారు. భూ సంస్కరణలు అమలు జరపాలని పేదలకు బంజరు భూములు అటవీ భూములు పంచాలని పోరాడి భూ పోరాట యోధునిగా పేరుపొందారు. భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమంలో ఈయన మరువలేని మనిషి పార్టీ జాతీయ కార్యదర్శిగా సుదీర్ఘకాలం పనిచేశారు. మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా గట్టిగా పోరాడారు. జమ్మూ కాశ్మీర్ లో 370 ఆర్టికల్ చిరకాలం ఉండాలని అక్కడి మైనార్టీలకు రక్షణ కల్పించాలని ఉద్యమించారని వారన్నారు. కార్మికులు కర్షకులు సమస్యల కోసం పెట్టుబడిదారీ వ్యవస్థలో జరుగుతున్న అన్యాలను నిరసిస్తూ పోరాడారు. చల్లపల్లి జమీందారీ కి వ్యతిరేకంగా విజయవాడలో రౌడీ జానికి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యోధ అన్నారు. చివరి క్షణాల వరకు నిరాడబరంగా నిజాయితీగా ఉన్న మహా యోధుడు రాబోవు తరాలకు చంద్ర రాజేశ్వరరావు ఆదర్శప్రాయుడు అన్నారు. ఆయన ఆదర్శాలను త్యాగాలను పాటించాలని పెట్టుబడిదారీ వ్యవస్థను నిర్మూలించి సోషలిస్టు వ్యవస్థ స్థాపన కొరకు కృషి చేయాలని అన్నారు.నగర పార్టీ సహాయ కార్యదర్శిలు శ్రీనివాసరావు చంద్రశేఖర్ నగర్ పార్టీ కార్యవర్గ సభ్యులు సోమన్న ఖాజా హుస్సేన్ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు బాబయ్య నల్లన్నపాల్గొన్నారు.

విశాలాంధ్ర - పత్తికొండ : భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ అగ్ర నాయకులు, భూ పోరాట యోధులు కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు అని ఉమ్మడి కర్నూలు జిల్లా సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి పి.భీమలింగప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.నబిరసూల్ లు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఏర్పాటుచేసిన చంద్ర రాజేశ్వరరావు 109వ జయంతి వేడుకలను సిపిఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటితరం యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా, కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు ను ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పత్తికొండ పర్యటన సందర్భంగా నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా, నిరుద్యోగులను తీవ్ర నిరాశపరిచిందని పేర్కొన్నారు.నేటితరం యువత చంద్ర రాజేశ్వరరావు ను ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎన్.రామాంజనేయులు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు గురుదాస్, కృష్ణయ్య, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు మోహన్, అల్తాఫ్, నజీర్, హనుమేష్, పెద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : ఈతకు పోయి ఒకే కుటుంబానికి చెందిన నలుగురు యువతీయువకులు మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. కర్నూలు నగరంలోని వీకర్‌సెక్షన్ కాలనీకి చెందిన నలుగురు పిల్లలు సమీర్(18) ,ఇయర్స్ రిహాన్(15) , ఇయర్స్ అఫ్రిన్(17) ఇయర్స్ నౌసిన్ (13) తెలంగాణా రాష్ట్రం పల్లెపాడు శివారులోని బొర్వెల్లికి వెళ్ళి అక్కడ నదిలో మునిగి పోయారు. మంగళవారం ఉదయం మృత దేహాలు వెలికి తీసి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతి చెందిన పిల్లలను పూలమాలసి నివాళులర్పించిన టిడిపి మాజీ శాసన సభ్యురాలు గౌరు చరితారెడ్డి : పాణ్యం నియోజకవర్గ పరిధిలో ఉన్న వీకర్ సెక్షన్ కాలనీకి చెందిన 42 వార్డు పరిధిలో ఉన్న కాలనీ కి చెందినమృతి చెందిన పల్లెపాడు శివారులోని కృష్ణానది బోర్వెల్లి పిల్లలను టిడిపి పాణ్యం మాజీ శాసనసభ్యురాలు గౌరు చరిత రెడ్డి తో పాటు టిడిపి నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ మంగళవారం కాలనీలో మృతి చెందిన పిల్లలకు పూలమాలేసి నివాళులర్పించారు వారి కుటుంబాన్ని ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు .ఎండాకాలంలో పిల్లలకు తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు .పిల్లలు స్కూల్లో సెలవులు ఉండటం వల్ల తమ బంధువుల దగ్గరికి పంపినప్పుడు జాగ్రత్తగా పంపి సంబంధించిన వారికి జాగ్రత్తగా చూసుకునే బాధ్యత చెప్పాలన్నారు .ఇప్పటికే చాలా చోట్ల ఇలాంటి సంఘటనలు చాలా జరిగాయన్నారు.

ఇళ్ళ నిర్మాణాల్లో లక్ష్యాలను సాధించేలా చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఇళ్ళ నిర్మాణాల్లో భాగంగా మండలాల వారీగా ఇచ్చిన లక్ష్యాలను సాధించేలా చర్యలు చేపట్టాలని టెలి కాన్ఫరెన్స్లో మండల స్థాయి అధికారులను కలెక్టర్ ఆదేశించారు.మంగళవారం ఎంపిడిఓలు, హౌసింగ్ ఇంజనీర్ లతో ఇళ్ళ నిర్మాణాల పురోగతి, ఉపాధి హామీ పనుల అమలు పై కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే బిబిఎల్ నుండి బిఎల్ స్థాయికి, బిఎల్ స్థాయి నుండి కంప్లీషన్ స్థాయికి జీరో పురోగతి ఉండకూడదు అని పలుమార్లు చెప్పినప్పటికీ కూడా కొన్ని మండలాలు అదే తీరును పాటిస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.జూన్ 15 నాటికి బిబిఎల్ నుండి బిఎల్ స్థాయికి తీసుకోని రావాల్సిన బాధ్యత ఎంపిడిఓ,హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ ల మీద ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. గత పది రోజుల కింద ఆప్షన్ 3 కి సంబంధించిన కాంట్రాక్టర్లతో సమీక్ష నిర్వహించి వారికి లక్ష్యాలు ఇచ్చిన కూడా పురోగతి సంతృప్తికరంగా లేదని, వారితో కూడా టెలికాన్ఫరెన్స్ నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ పిడి ని ఆదేశించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించిహార్టికల్చర్ ప్లాంటేషన్ కి సంబంధించి పర్సంటేజ్ ఆఫ్ ఎస్టిమేషన్ జనరేషన్ లో వెనుకబడిన మండలాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.టెలికాన్ఫరెన్స్లో హౌసింగ్ పిడి, డ్వామా పిడి, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు కల్పించాలి

విశాలాంధ్ర - నందికొట్కూరు : గ్రామాలలో రైతుల పనులు కలిసొచ్చే వరకు ఉపాధి హామీ పనులు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శివనాగిరాని డిమాండ్ చేశారు.మంగళవారం నందికొట్కూరు వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు నాగేశ్వరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ పనులు వచ్చేవరకు గ్రామాల్లో ఉపాధి చట్టం ద్వారా అన్ని కులాల వారికి అన్ని గ్రూపులకు ఉపాధి పనులు పెట్టాలనారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సుధాకర్ , పి పకీర్ సాహెబ్ ,డేవిడ్, నరసింహ నాయక్ ,ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

పండ్ల తోటల పెంపకం ఆర్థిక అభివృద్ధికి పునాదులు

విశాలాంధ్ర - రుద్రవరం : వ్యవసాయ రైతులకు పండ్ల తోటల పెంపకంతో వారి జీవన ఆర్థిక అభివృద్ధికి పునాదులుగా నిలుస్తాయని జిల్లా నీటి యాజమాన్య ప్రాజెక్టు డైరెక్టర్ రామచంద్ర రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొండ మాయ పల్లె గ్రామ సమీపంలో జరుగుతున్న ఉపాధి పని ప్రాంతంలో వ్యవసాయ రైతులతో, మండల కేంద్రంలోని వాసాపుర వెంకటేశ్వర స్వామి ఆలయంలో రైతులతో , మేజర్ పంచాయతీ సచివాలయంలో సచివాలయ సిబ్బందితో వాలంటీర్లతో పండ్ల తోటల పెంపకం పై ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే పండ్ల తోటల పెంపకం పై రైతులు దృష్టి సారిస్తే అలాంటి చిన్న సన్న కారు రైతులకు ప్రభుత్వము 100% సబ్సిడీని అందజేయడం జరుగుతుందన్నారు . నాటి రైతులు పండించిన ఫలాలను మనము నేటికీ పొందుతున్నామని గుర్తు చేశారు.నేడు పండ్ల తోటల పెంపకం పై రైతులు ఆసక్తి పెంచితే వాటి ఫలాలు భావితరాలకు అందించిన వారమవుతామని అన్నారు. ఈయన వెంట ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, ఏపీవో ప్రతాప్, ఈసీ సుబ్బన్న, పలువురు ఉపాధి సిబ్బంది ఉన్నారు.

అనుమానాస్పదంగా యువకుడు మృతి

విశాలాంధ్ర - సి.బెళగల్ : అనుమానాస్పదంగా వెంకట్రాముడు అనే యువకుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. సి.బెళగల్ మండల పరిధిలోని కృష్ణ దొడ్డి గ్రామానికి చెందిన వెంకటేష్, సావిత్రమ్మ ల కుమారుడైన వెంకట్రాముడు డిగ్రీ పూర్తి చేసి హైదరాబాదులో ఉద్యోగం కొరకు కోచింగ్ తీసుకున్నాడు.అయితే నాలుగు నెలల క్రితం హైదరాబాదు నుండి కృష్ణ దొడ్డి గ్రామానికి వచ్చి అప్పటినుండి గ్రామంలో ని ఉంటూ ఉపాధి హామీ పనికి పోతూ ఉండేవాడు. యధావిధిగా సోమవారం ఉదయం ఉపాధి హామీ పనికి వెళ్లి ఇంటికి వచ్చిన తరువాత సిబెలగల్ కు పోయి వస్తాను అని తల్లిదండ్రులతో చెప్పి బెలగల్ కి వెళ్లాడు. మరలా తిరిగి నాలుగు గంటల సమయంలో బెలగల్ నుండి కృష్ణ దొడ్డి గ్రామానికి నడుచుకుంటూ వస్తున్నాడు. ఆ సమయంలో కృష్ణ దొడ్డి గ్రామానికి చెందిన వ్యక్తి మోటార్ సైకిల్ పై బెలగల్ నుండి కృష్ణ దొడ్డికి పోతూ నడుచుకుంటూ పోతున్నవెంకట రామున్నిచూసి మోటార్ సైకిల్ ఆపి మోటార్ సైకిల్ ఎక్కు పోదాము అని పిలిచాడు అంట అయితే ఆ యువకుడు నీవు వెళ్ళు నేను నడుచుకుంటూ వస్తానని చెప్పాడట. రాత్రి అయినా కొడుకు వెంకట్రాముడు ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు చాలాసార్లు కుమారుని సెల్ ఫోన్ కి ఫోను చేసినా ఎత్తకపోవ దంతో ఉదయాన్నే ఆ ప్రాంతమంతా వెతుక్కుంటూ వెళ్లారు. బెలగల్ పోయే రోడ్డులో ఉన్నడంపింగ్ యాడ్ సమీపంలో కొండ దగ్గర కొడుకు శవమై కనిపించడంతో తల్లిదండ్రులు రోదిస్తూ గ్రామంలోని వారి బంధువులకు ఫోన్ చేశారు. వెంటనే గ్రామస్తులు ఆ విషయాన్ని పోలీసులకు సమాచారం అందించడంతో సి బెలగల్ ఎస్సై పీరయ్య తన సిబ్బందితో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోడుమూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వెంకటేష్ సావిత్రమ్మ దంపతులకు ముగ్గురు సంతానంఇద్దరు కుమారులు ఒక కుమార్తె, డిగ్రీ పూర్తి చేసి చేతికి వచ్చిన కొడుకు మృతి చెందడంతో ఆ తల్లిదండ్రుల రోదన అంతా ఇంతా కాదు.

పత్తి పైరులు దున్నేస్తున్న రైతులు

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : వ్యవసాయం రైతులకు కన్నీటి మాయమైంది. మే నెలలో కురిసిన వర్షాలకు మండలంలో రైతులు సుమారుగా 500 ఎకరాల్లో పత్తి పంటను సాగు చేశారు. అయితే హంద్రీనీవా కలవల ద్వారా నీటిని పెట్టుకోవచ్చని తలచిన రైతులకు నిరాశ మిగిలింది. కాలువలకు పందికోన రిజర్వాయర్ లోని నీరు రాకపోవడంతో రైతుల తీవ్రంగా నష్టపోయారు. దేవనకొండ గ్రామానికి చెందిన ఎర్రగోటి బోయ మధు అనే రైతు తనకున్న రెండు ఎకరాల విస్తీర్ణంలోని పత్తి పంటను ట్రాక్టర్ సాయంతో ఎర్ర తెగులు సోకడంతో దున్నేశాడు. దీంతో రైతుకు సుమారు రూ. 20000 ఆర్థికంగా నష్టపోయాడు. ఓవైపు వానలు లేక ఎండ తీవ్రత అధికమవడంతో ఎర్ర తెగులు సోకి పత్తి పంట దెబ్బతింది. దీంతో రైతులు చేసేదేమీ లేక దున్నేస్తున్నారు. వేలాది రూపాయలు నష్టపోతున్నారు.

కూలీలకు మౌలిక వసతులు కల్పించాలి

విశాలాంధ్ర - ఆస్పరి : ఉపాధికూలీలకు పనిప్రదేశాల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాజశేఖర్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని బిల్లేకల్లు గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. కూలీలకు కల్పిస్తున్న మౌలిక వసతుల గురించి అక్కడి కూలీలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 7 వారాల పైబడి పనులు చేస్తున్నా కూలీలకు ఇంతవరకు పేస్లిప్‌లు ఇవ్వకపోవటం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. వంద రోజుల పని పూర్తి చేసిన ఇప్పటివరకు ఒక్కరికి కూడా పనిముట్లు ఇవ్వలేదన్నారు. రోజుకు 150 రూపాయలు కూడా పడటం లేదని ఈ సందర్భంగా కూలీలు వాపోయారు. పని ప్రదేశాల్లో అవసరమైన మెడికల్ కిట్లు, నీడ ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. సమస్యలను అధికారులు పరిష్కరించాలని రాజశేఖర్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా అధికారులు దృష్టికి తీసుకెళ్లి ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు లక్ష్మన్న, కౌలు రైతు సంఘము అధ్యక్షులు రంగన్న, బికేయంయు నాయకులు, ఉపాధి కూలీలు నాయకులు పాల్గొన్నారు.

పాము కాటుకు రెండు వృషభలు మృతి

విశాలాంధ్ర - చిప్పగిరి : పాముకాటుతో రెండు వృషభలు మృతి చెందిన సంఘటన మంగళవారం దౌల్తాపురం గ్రామం నందు చోటుచేసుకుంది. మృతి చెందిన వృషభల యజమాని మేకల కోదండ తెలిపిన వివరాలు ఎలా ఉన్నాయి. ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండల పరిధిలోని దౌల్తాపురం గ్రామానికి చెందిన రైతు మేకల కోదండ ఈ మధ్యనే రూ. లక్ష తో రెండు వృషభలను కొనుగోలు చేయడం జరిగింది. రోజు మాదిరే పొలానికి వెళ్లి వచ్చిన తర్వాత ఇంటి దగ్గరే గాటికి కట్టి వేసి ఉన్న రెండు వృషభలు మృతి చెంది ఉండడంతో రైతు కోదండ చూసి ఒక్కసారిగా ఆందోళనకు గురై ఏమి జరిగిందని క్షుణ్ణంగా పరిశీలించగా పాము కాటుతో రెండు వృషభలు మృతి చెందాయని గుర్తించడం జరిగిందన్నారు.